కిషన్‌రెడ్డికి బాలాపూర్ లడ్డూ ప్రసాదం అందజేత


కిషన్‌రెడ్డికి బాలాపూర్ లడ్డూ ప్రసాదం అందజేస్తున్న శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి బాలాపూర్ వినాయకుడి లడ్డూ ప్రసాదం అందజేశారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డిని కలిసి ప్రసాదం అందజేసినట్టు శంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాలాపూర్ లడ్డూను వేలంలో దక్కించుకున్న శంకర్‌రెడ్డిని కిషన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సూర్యప్రకాశ్, గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.


హయత్‌నగర్ కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి : భిక్షపతిగౌడ్

హయత్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అడ్వకేట్ ఫెడరేషన్ పిలుపు మేరకు న్యాయవాదులపై పోలీసుల దాడులను నిరసిస్తూ గురువారం హయత్‌నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విజయవాడ జాతీయ రహదారిపైన కొంత సేపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ నాంపల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మొహ్మద్ అబ్దుల్ ఖలీమ్‌పై మాదన్నపేట పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పోలీసులు న్యాయవాదులపైన దాడులు చేస్తూనే ఉన్నారని అన్నారు. ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవి, సంతోష్‌కుమార్, ఈశ్వర్‌గౌడ్, నరేష్, సతీష్, సరిత, శివకుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల రిలేదీక్షలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులలో న్యాయవాదులు విధులు బహిష్కరించి రిలే దీక్షలకు సంఘీభావం తెలిపారు. డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కృష్ణ, న్యాయవాదులు మీనాక్షి, సుధారాణి, జ్యోతి, రమణారావు, శైలజ, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి


మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

కొత్తపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): సీసీరోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన న్యూ మారుతీనగర్, గౌడ్స్ కాలనీల్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత దారులు నిర్మించే సమయంలో పర్యవేక్షిస్తూ తగిన సాంకేతిక సూచనలు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు రాజు, సురేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్థిక విధానాలతో కార్మిక వర్గం దోపిడీ

మన్సూరాబాద్ : నూతన ఆర్థిక విధానాలు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గంపై దోపిడీ తీవ్రతరమైందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ కొత్త మార్కెట్ సృష్టించేందుకు పెట్టుబడిదారి వర్గం సామ్రాజ్యవాదంతో దేశాల మధ్య వరుస సంక్షోభాలు సృష్టించి యుద్ధాలకు దారి తీశాయని, పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా కార్మిక చట్టం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పలు నినాదాలతో ప్లకార్డుల ప్రదర్శన చేశారు. నాయకులు ఎల్లయ్య, వీరయ్య, వెంకన్న, లింగం, చంద్రశేఖర్, లింగస్వామి, శివ భాస్కర్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

పేదబ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

సరూర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): శ్రీగాయత్రీ సేవా సంఘం మీర్‌పేట్ కార్పొరేషన్‌శాఖ పేద బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అండగా నిలిచింది. గురువారం ఇక్కడి ఎన్‌బీఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో అర్హులైన విద్యార్థులకు వారి విద్యాభ్యాసం ఆధారంగా అవసరమైన మేర ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 15 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందించినట్టు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా ప్రముఖ సంస్కృత పండితుడు భాష్యం సుబ్రహ్మణ్యశ్రవణ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీతంరాజు శివరామప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి : శ్రీనివాస్‌రావు

ఎల్‌బీనగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం డాక్టర్స్‌కాలనీ రోడ్డు నెంబర్ 4లో జలమండలి చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కాలనీవాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చేస్తున్నప్పుడు కాలనీవాసులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చేపట్టాలన్నారు. డాక్టర్స్‌కాలనీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సూర్యనారాయణ, ఆచార్యులు, ఉమాపతి, సత్యనారాయణ, ప్రవీణ్, సూపర్‌వైజర్ శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి


కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహేష్

చాదర్‌ఘాట్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్ల భవనాలన్ని అద్దె భవనాలేనని, చాలా చోట్ల నెలవారి అద్దె కూడా చెల్లించడం లేదని, దీంతో భవనాల యాజమానుల నుంచి ఎదురయ్యే ఒత్తిడితో విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా విద్యార్థుల మెస్‌చార్జీలను, హాస్టల్ వర్కర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో మహేష్‌తోపాటు గ్రేటర్ ఇన్‌చార్జి మేడి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నిమ్మల సతీష్, యోగేష్ ఉన్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జాఫర్‌గూడ గ్రామానికి చెందిన రైతు కోట జంగారెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు బాటసింగారం రైతు సేవా సహకార సంఘం ద్వారా రూ. 25 వేలను గురువారం చైర్మన్ చేగూరి భరతకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మహేందర్‌రెడ్డి, రాములు, యాదిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, జంగయ్యయాదవ్ పాల్గొన్నారు. - అబ్దుల్లాపూర్‌మెట్, ఆంధ్రజ్యోతి


ఆర్‌కేపురం గ్రీన్‌హిల్స్ కాలనీలో అమ్మవారి పూజల్లో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి


మన్సూరాబాద్ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి, సభ్యులు


సరూర్‌నగర్‌లోని షిరిడీసాయి సంస్థాన్‌లో అమ్మవారి ప్రత్యేక పూజల్లో సంస్థాన్ చైర్మన్ రమేష్‌రెడ్డి, సభ్యులు తదితరులు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సైదాబాద్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సైదాబాద్, మలక్‌పేట, మాదన్నపేట, అక్బర్‌బాగ్‌లలో ఆలయాలు, మండపాలు ముస్తాబయ్యాయి కాలనీల్లోని ప్రధాన కూడళ్లలో దుర్గామాత ప్రతిమలను ప్రతిష్ఠించి మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మలక్‌పేట పల్టన్‌లోని శ్రీహరిహర క్షేత్రం దేవస్థానం, సైదాబాద్ జైలుగార్డెన్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, ఎస్‌బీహెచ్ కాలనీ(జీపీ) కాలనీలోని కాశీ విశ్వేశ్వర సహిత వైష్ణవి భువనేశ్వరీదేవి ఆలయంలో, కరన్‌బాగ్ మల్లికార్జున ఆలయంలో, కుర్మగూడలోని పోచమ్మ ఆలయం, పెద్దతోట అమ్మవారి ఆలయాలలో ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు సైదాబాద్ మాత మైదానంలోని విజయదుర్గమాత, జీవనజ్యోతి సంఘంలోని జయదుర్గాదేవి స్వర్ణ కవచ అమ్మవారి అలంకారంతో దర్శనమిచ్చారు.

ఎల్‌బీనగర్ : సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలు, బస్తీల ఆలయాలలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్‌కేపురం గ్రీన్‌హిల్స్‌కాలనీలో పగిళ్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన కనకదుర్గ అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, తలాటి రమేష్, లింగస్వామిగౌడ్, బొక్క భూపాల్‌రెడ్డి, రాజునాయక్, విప్లవరెడ్డి, ఆనంద్, పుష్పలత, శైలజరెడ్డి, ఊర్మిళ, రమాదేవి, సుహాసిని, మనోరమ, లక్ష్మీసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రత్యంగిరా ఆలయంలో..

శ్రీరామకృష్ణాపురంలోని కుర్తాళపీఠం వారాహీ సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి 18రకాల విశేష అభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. అనంతరం జరిగిన కుంకుమార్చనలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉత్సవాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్, విఠల్‌శర్మ, సువర్ణలత, హేమంత్, అరుణ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాములలో 26వ సారి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం బాలత్రిపురసుందరిదేవీ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మోడెపు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పూజారి నవీన్, వేణుముదిరాజ్, శ్రీహరి, శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శివ, సాయిగౌడ్, మచ్చేందర్ పాల్గొన్నారు.

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలో నిత్య పూజలందుకుంటున్న సరస్వతిమాత ఆలయంలో గురువారం నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ పండితులు, అర్చకులు చండీహోమాన్ని నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి ఈట ప్రేమ్‌కుమార్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

బైరామల్‌గూడ శ్రీశక్తి హనుమాన్ ఆలయంలో..

చంపాపేట డివిజన్ బైరామల్‌గూడలోని శ్రీశక్తి హనుమాన్ ఆలయంలో తొలిరోజు పూజ కార్యక్రమంలో కొక్కండ సూర్యప్రకాష్‌గుప్తా రమాదేవి, తోడేటి నర్సింహారెడ్డి, గజ్జెల విజయభాస్కర్‌రెడ్డి దంపతులు హోమంలో పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పిండి నర్సింహారెడ్డి, జంగారెడ్డి, చంద్రశేఖర్, వైకుంఠంగుప్తా, రాఘవులు, బొంబాయి పాల్గొన్నారు.

మన్సూరాబాద్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్ఠించగా బాలత్రిపుర సుందరీగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో నాంపల్లి శంకరయ్య, నాంపల్లి కృష్ణ, రాజేందర్, జగదీష్, శ్రీరాములు, బొల్లు యాదయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.


వారాహీ ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారి కుంకుమార్చనలో మహిళలు

కొత్తపేట : కొత్తపేటలోని పురాతన శ్రీప్రసన్న మహాకాళీ ఆలయంలో అమ్మవారు బాలాత్రిపురసుందరీ అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ వజీర్ ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. స్నేహపురి గోదాసమేత పద్మావతీ వేంకటేశ్వర ఆలయంలో అమ్మవారి విగ్రహం, కలశస్థాపన, లలితా సహస్రనామార్చన, పల్లకీసేవ పూజలు చేశారు. మోహన్‌నగర్, సత్యానగర్ ఆలయాల్లోనూ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

హరిహరపురం త్రిశక్తి ఆలయంలో..

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హరిహరపురం కాలనీలోని ప్రసిద్ధ త్రిశక్తి ఆలయంలో దేవీశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మీదేవి వైష్ణవి అవతారం, మహాదుర్గాదేవి శైలపుత్రి దేవి అవతారం, సరస్వతిదేవి బ్రాహ్మీదేవి అవతారాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డి.విజయభాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ నారాయణరెడ్డి, కోశాధికారి రవీందర్‌కుమార్, రాయుడు ఈశ్వర్‌రావు, వెంకటయ్య, రఘుపతిరావు పాల్గొన్నారు.

రైతుబజార్ వీధి వ్యాపారులకు న్యాయం చేస్తా

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం రైతుబజార్ వీధి వ్యాపారుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి తగు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇటీవల వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పూలు, పండ్ల వ్యాపార సముదాయాలను అధికారులు తొలగించిన నేపథ్యంలో వ్యాపారులు గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు. ఎన్నో ఏళ్లుగా రైతు బజార్ సమీపంలో పూలు, పండ్ల వ్యాపారాలను నిర్వహించుకుంటు తాము జీవనం సాగిస్తున్నామని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందనే కారణంతో అధికారులు మీరు(ఎమ్మెల్యే) లేని సమయంలో తమ వ్యాపార సముదాయాలను తొలగించడంతో తాము జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మీరే న్యాయం చేసి జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు నెలల నుంచి తాను అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరడం మూలంగా తాను నియోజకవర్గానికి రాలేకపోయానని గుర్తు చేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, ముద్దగోని సతీష్‌గౌడ్, మిట్టకంటి సత్తిరెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలి

వనస్థలిపురం : కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కోరారు. గురువారం కాలనీ అధ్యక్షుడు కొత్త శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మార్యదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, కాలనీ అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధే తన ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి పోలీసు రామకృష్ణారెడ్డి, దిలీప్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

‘క్రిడా’లో ముగిసిన స్వచ్ఛత సేవ


స్వచ్ఛత సేవ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

సంతోష్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సంతోష్‌నగర్‌లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ(ఐసీఏఆర్-క్రిడా)లో స్వచ్ఛత సేవ కార్యక్రమాలు, స్వచ్ఛ దివాస్ వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి. కార్యాలయాల్లో పరిశుభ్రత డ్రైవ్, పారిశుద్ధ డ్రైవ్, బయోడిగ్రేడబుల్, నాన్ బయోడిగ్రెడబుల్ వ్యర్థాలను వేరు చేయడం, పారవేయడం, పాఠశాల పిల్లలు గ్రామ నివాసితులతో గ్రామాలలో పారిశుద్ధ డ్రైవ్ నిర్వహించారు. సేంద్రీయ వ్యర్థాలను కంపోస్ట్ ఉత్పత్తికి వినియోగించడం, డ్రైనేజీ మార్గాలు, నీటి వ్యర్థాలను శుభ్రపరచడం, స్వచ్ఛత అనే అంశంపై చర్చ, రంగోళి పోటీలు, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, గ్రామాలలో నీటి సేకరణ, రీసైక్లింగ్‌పై ప్రచారం నిర్వహించారు. ఐసీఏఆర్- ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ నాగార్జున కుమార్ పదిహేను రోజులుగా నిర్వహించిన విభిన్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం రంగోళి క్విజ్ పోటీలలో విజేతలకు క్రీడా డైరెక్టర్ వి.కె సింగ్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ గౌరవ్ ప్రియా పాండురంగ్, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

రూ.6కోట్లతో డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులు : ఎమ్మెల్యే మల్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రూ. 6 కోట్ల నిధులతో తట్టిఅన్నారంలోని పలు కాలనీలను అనుసంధానం చేస్తూ ట్రంక్‌లైన్ పనులు చేపట్టనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. గురువారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారంలోని పలు కాలనీల సమస్యలపై అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వాటర్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెట్టిన టెండర్‌లను రద్దు చేసి త్వరలోనే కొత్త టెండర్ల ద్వారా డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రూ. 6కోట్లతో డ్రైనేజీ ట్రంక్‌లైన్ తట్టిఅన్నారం నుంచి నేరుగా మూసీ వరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దశలవారీగా అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ జయశ్రీరాజు, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణవిజయశేఖర్‌రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, వాటర్‌బోర్డు, విద్యుత్ శాఖ అధికారులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

నవరాత్రి మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో దేవీనవరాత్రుల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకోవాలనుకున్న నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించాలని భావించిన మంటపాల నిర్వాహకులు https://policpotal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా వివరాలను నమోదు చేయడంతో పాటు మండపాలను జియోట్యాగింగ్ చేయాలని సూచించారు.

జీఎస్ఐలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

మన్సూరాబాద్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): నాగోల్ బండ్లగూడలోని జీఎస్ఐ (జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) ప్రాంగణంలో గురువారం పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్ఐ హెచ్‌ఓడీ, సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సూరజ్ దామోజీ పటభజే, డైరెక్టర్ హార్మోహన్ మిశ్రా, సైలేందర్ సింగ్, ఆలిండియా ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్శ మహేష్, రీజినల్ సెక్రెటరీ మధిర సత్యనారాయణ తదితరులు అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా యంత్రపూజ అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, మహాయజ్ఞం, గణపతి పూజ, మహా హారతి కనుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జీఎస్ఐ ఈఎస్ సభ్యులు పీసీ మాత్యు, ఎం.చక్రేశ్వర్, పి.స్వామి, ఎం.సురేష్, ఇ.చంద్రయ్య, ఆర్.శేఖర్, సుబ్రహ్మణ్యం, బి.ఆనంద్‌కుమార్, కిషోర్‌కుమార్, జి.మల్లేష్, కె.నరేందర్, డి.దయానంద్, ఈఏ సభ్యులు కె.అనిల్‌కుమార్, నితీష్‌కుమార్, సీహెచ్ రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.


బడంగ్‌పేట్‌లో బతుకమ్మ ఆడుతున్న పారిజాతారెడ్డి


మూసారాంబాగ్ లక్ష్మీనగర్‌కాలనీలో బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి

వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ


గాయిత్రీనగర్ బ్యాంక్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సరూర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను భక్తితో పూజించే పూల వేడుక బతుకమ్మ పండుగ అని బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం రాత్రి బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈపండుగ మహిళలందరినీ ఒక్కచోటుకు చేర్చి వారిలో ఆత్మీయాభిమానాలను, ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు.

వనస్థలిపురం: ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయిత్రినగర్ బ్యాంక్ కాలనీలో బుధవారం రాత్రి కనులపండువగా జరిగాయి. దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో భాగంగా కాలనీ మహిళలు రంగు, రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు జీ.శేఖర్, రవికుమార్, లక్ష్మీపతి, దుర్గేష్, ఉపేందర్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.